ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 కర్నూలు జిల్లా వార్తలు
శుక్రవారం 24 మే 2024

ఏపీఈఆర్సీ నూతన భవనం ప్రారంభం

కల్లూరు, మే 23: నగరంలోని దిన్నెదేవరపాడు కార్బైడ్‌ఫ్యాక్టరీ సమీపంలోని 220 కేవీ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఏపీఈఆర్సీ నూతన భవనానికి గురువారం పూజ నిర్వహించారు. ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి శాశ్వత భవనంలో ప్రత్యేకపూజలు చేపట్టారు. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్‌లోని ఏపీఈఆర్సీ కార్యాలయాన్ని కర్నూలు జిల్లాకు తరలించారు. ఈ క్రమంలో రూ.23 కోట్లతో భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ సభ్యుడు రామ్‌సింగ్, ఫైనాన్స్ సభ్యుడు టీఆర్‌కే.రెడ్డి పాల్గొన్నారు.



అన్నా..! ఎంత ఖర్చయింది..?

- ఓటుకు ఎంత పంపిణీ చేశారు?
- ఎన్నికల్లో ఎన్ని రూ.కోట్లు ఖర్చు చేశారు?
- అపరిచితుల నుంచి అభ్యర్థులకు ఫోన్ కాల్స్
- సమాధానం చెప్పలేక ఆందోళన
- ప్రధాన పార్టీల అభ్యర్థులకు కొత్త సమస్య

'అన్నా బాగున్నారా..! పోలింగ్ ఎలా జరిగింది. గెలుపు మీదే కదా..! ఓటుకు ఎంత ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఎన్ని రూ.కోట్లు ఖర్చు చేసి ఉంటారు..? ఫలానా నియోజకవర్గం అభ్యర్థి చాలా గ్రామాలకు డబ్బులు పంపిణీ చేయలేదంట.. నిజమేనా...' పోటీలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులకు అపరిచిత వ్యక్తులు ఫోన్లు చేసి సంధిస్తున్న ప్రశ్నలివి. అవతలి వ్యక్తి ఎవరో తెలియదు.. బాగా తెలిసిన వ్యక్తిలా మాట్లాడుతుండటంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. కాల్ వచ్చిన నంబర్లు ట్రూ కాలర్‌లో పరిశీలిస్తే హైదరాబాద్ అడ్రసు చూపుతోంది. తెలిసిన వ్యక్తులే ఆసక్తికొద్ది ఫోన్ చేస్తున్నారా..? వివరాలు తెలుసుకొని ఆ తరువాత ఇరుకున పెట్టేందుకు ఫోన్లు చేస్తున్నారా..? మా ఎన్నికల ఖర్చులతో వారికేమి పని..? అభ్యర్థులను వేధిస్తున్న ప్రశ్నలివి. తెలిసిన వ్యక్తులైనా సరే ఆ వివరాలు అడగగానే ఫోన్ కట్ చేస్తున్నారు ప్రధాన పార్టీల అభ్యర్థులు. పోలింగ్ ముగిసిన తరువాత గెలుపు అంచనాలతో తలమునకలై ఉంటే మధ్యలో వీరిగోల ఏమిటి... అంటూ తలలు పట్టుకుంటున్నారు. అయితే ఏ నెంబర్ నుంచి ఫోన్ వచ్చిందో అభ్యర్థులు చెప్పడం లేదు. చివరికి తమ పేరు బయట పెట్టుకోడానికి కూడా సిద్ధంగా లేరు.

కర్నూలు, మే 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కర్నూలు పార్లమెంట్ స్థానంతో పాటు కర్నూలు, కోడుమూరు (ఎస్సీ), ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. కర్నూలు ఎంపీ స్థానానికి 19 మంది, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు 109 మంది కలిపి 121 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి, వైసీపీ, ఇండియా కూటమి తరఫున కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం సహా వివిధ పార్టీలు, స్వతంత్రులు బరిలో ఉన్నారు. ఈ నెల 13న పోలింగ్ ముగిసింది. ఓటర్లు తీర్పు ఈవీఎం యంత్రాల్లో నిక్షిప్తమైంది. రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల్లో మూడంచెల భద్రత మధ్య ఈవీఎం యంత్రాలను భద్రపరిచారు. జూన్ 4న ఓట్ల లెక్కింపునకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ ముగిసిన మరుసటి రోజు నుంచి బరిలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులు, వారికి మద్దతుగా నిలిచిన రాజకీయ పార్టీ ముఖ్య నాయకులు పోలింగ్ సరళి ఆధారంగా గ్రామాలు, వార్డుల్లో పోలింగ్ కేంద్రాల వారీగా పోలైన ఓట్ల లెక్కలు ఆధారంగా గెలుపు ఓటములపై అంచనాలు వేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారే ధీమాగా ఉన్నారు. అదే క్రమంలో కొందరు అభ్యర్థులు దైవదర్శనాల కోసం పుణ్యక్షేత్రాలకు వెళ్లారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. అభ్యర్థులు, వారికి ఎన్నికల్లో మద్దతుగా నిలిచిన రాజకీయ పార్టీ ముఖ్య నాయకులకు అపరిచిత వ్యక్తుల నుంచి వస్తున్న ఫోన్ కాల్స్ బేజారు తెప్పిస్తున్నాయి. భయాందోళకు గురి చేస్తున్నాయి.





ఇబ్బందులు పెట్టేందుకేనా..?

బాగా తెలిసిన వ్యక్తుల్లా ఫోన్ చేసి ఎన్నికల ఖర్చులు వివరాలు రాబట్టి ఆ తరువాత ఇబ్బంది పెట్టేందుకే ఇదంతా చేస్తున్నారా? అభ్యర్థుల మదిలో వేధిస్తున్న ప్రశ్నలు ఇవి. దీంతో ఎన్నికల ఖర్చు వివరాలు అడగ్గానే ఎందుకులే లేనిపోని సమస్యలు అంటూ ఫోన్ కట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఓట్లకు డబ్బులిచ్చిన వివరాలు ఫోన్లలో రాబట్టి.. ఆ వివరాలు వాయిస్ రికార్డ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేయాలనే రాజకీయ దురుద్దేశమా..? లేదంటే వివరాలు రాబట్టి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు ఇలాంటి ఫోన్లు చేస్తున్నారా..? అర్థం కావడం లేదని ఓ అభ్యర్థి ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. తెలియని నెంబర్ల నుంచి కాల్ రాగానే ఎత్తకుండా (లిఫ్ట్) సైలెంట్‌లో పెడుతున్నట్లు తెలుస్తోంది. మరికొందరు పాత నెంబర్లను స్విచ్‌ఆఫ్ చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అభ్యర్థులకు ఇలాంటి వేధింపులు తప్పేలా లేవు.

అపరిచిత వ్యక్తుల నుంచి వస్తున్న ఫోన్‌కాల్స్‌తో బేజారు చెందుతున్నామని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు కొందరు వాపోతున్నారు. ఎన్నికల్లో అప్పో సప్పో చేసి పోలింగ్ ముగించాం. మా కష్టాలేవో మేము పడ్డాం. ఓటర్లు ఎవరికి ఓటు వేశారో తెలియక.. ఓటరు నాడి అంచనాకు దొరక్కా అంచనాతో కుస్తీ పడుతున్నాం. ఇలాంటి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారు. బాగా తెలిసిన వ్యక్తుల్లా మాట్లాడుతున్నారు. 'అన్నా.. ఎలాగున్నారు..! ఎన్నికల బిజీ, ఆ మూడ్ నుంచి బయటకు వచ్చారా..? ఎన్నికల్లో ఎంత ఖర్చు అయింది..? ఎన్ని రూ.కోట్లు ఖర్చు చేశారు..? ఫలానా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్థి చాలా గ్రామాలకు డబ్బులు పంపలేదంట కదా.. నిజమేనా..? అధికార పార్టీ అభ్యర్థి రూ.1,000-2,000 వరకు ఇస్తే.. టీడీపీ అభ్యర్థులు రూ.500లకు మించి ఇవ్వలేదంట కదా..! మీ నియోజకవర్గంలో ఓటుకు మీరెంత ఇచ్చారు..?' వంటి ప్రశ్నలతో ఇబ్బంది పెడుతున్నారని పశ్చిమ ప్రాంతానికి చెందిన ప్రధాన పార్టీ అభ్యర్థి వాపోయారు. కాల్ వచ్చిన నంబరు ట్రూకాలర్ పరిశీలిస్తే హైదరాబాదు అడ్రస్, గుర్తు తెలియని నెంబర్స్‌గా చూపుతోంది. తమ ఫోనులో నమోదు కాని నంబర్ల నుంచి కాల్ వస్తే లిఫ్ట్ చేయాలంటేనే భయం వేస్తుందని వారు వాపోతున్నారు. ఆయన ఒక్కడికే కాదు.. ఇలాంటి ఫోన్ కాల్స్ ప్రధాన పార్టీ అభ్యర్థులు చాలా మందికి వస్తున్నాయి. 'అబ్బే.. నేనైతే ఓటుకు డబ్బులు పంచలేదు..? ఆ అవసరం నాకు రాలేదు. అయినా.. ఈ వివరాలు మీకెందుకు.. అసలు మీరెవరు అంటూ నిలదీస్తే.. ఏమిలేదన్నా సరదాగా తెలుసుకుందామని కాల్ చేశాను' అంటూ అవతలివైపు నుంచి సమాధానం వస్తోంది.

ఓటుకు ఎంత ఇచ్చారు? ఎన్ని రూ.కోట్లు ఖర్చు చేశారు?



నేటి నుంచి ఇంటర్, టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 23: ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24వ తేదీ శుక్రవారం నుంచి జూన్ 1వ తేదీ వరకు జరగనున్నాయి. పరీక్ష కేంద్రాలన్నింటిలో ఇంటర్ బోర్డు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇప్పటికే విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఒక గంట ముందే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 22,943 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 15,981 మంది ఉన్నారు. ఇందులో జనరల్ కోర్సుల విద్యార్థులు 15,076 మంది కాగా, ఒకేషనల్ కోర్సు విద్యార్థులు 905 మంది ఉన్నారు. ఈ విద్యార్థుల కోసం 35 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే రెండో సంవత్సరం విద్యార్థులు 6962 మంది కాగా.. ఇందులో జనరల్ కోర్సుల విద్యార్థులు 6194 మంది కాగా, ఒకేషనల్ కోర్సు విద్యార్థులు 768 మంది ఉన్నారు. ఈ విద్యార్థుల కోసం జిల్లాలో 22 పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారులు సిద్ధం చేశారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం జరుగుతాయని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీఈఓ శామ్యూల్ గురువారం తెలిపారు. జిల్లాలో 17,458 మంది విద్యార్థులు పదీ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరవుతున్నారనీ అన్నారు. ఈ విద్యార్థుల కోసం 69 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు డీఈవో వివరించారు. పరీక్షల నిర్వహణ కోసం 69 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 69 మంది డిపార్టుమెంట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఏదైనా సమస్యలు వస్తే 9885716544, 9000822394 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

కర్నూలు(కలెక్టరేట్), మే 23: మీడియా, కమ్యూనికేషన్ సెంటర్, మోడల్ వీవీ ప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సృజన అధికారులను ఆదేశించారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీలోని కంట్రోల్ రూమ్‌లో స్ట్రాంగ్ రూమ్ లైవ్ ఫీడ్ ఈవీఎం యంత్రాలను భద్రపరిచిన లైఫ్ సైన్స్ బ్లాక్, కౌంటింగ్ హాల్‌ను ఎస్పీ జి. కృష్ణకాంత్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నలుగురు సభ్యులు లోపల కూర్చొనేలా వీవీ ప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ బూత్‌లలో జరిగే ప్రక్రియ మాత్రమే లైవ్ ఫీడ్‌లో కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలి: ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ . కౌంటింగ్ హాలు వద్ద 72 సీఏపీఎఫ్, 70 ఎస్ఏపీ, 391 సివిల్ పోలీస్ సిబ్బందితో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ నిర్వహణకు 14 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు మంత్రాలయం 17 రౌండ్లలో, కర్నూలు పత్తికొండ, ఆదోని 19 రౌండ్లలో, ఎమ్మిగనూరు, కోడుమూరు 20 రౌండ్లలో, ఆలూరు 21 రౌండ్లలో, పాణ్యం 26 రౌండ్లలో పూర్తవుతుందన్నారు. అడిషనల్ ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు ఈనెల 27, 31 తేదీల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎన్నికల విభాగాల సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.


ఆర్‌యూలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీలు

ఆదోనిలో తళుక్కుమన్న హెబ్బా



ఆదోని పట్టణంలోని సినీ హీరోయిన్ హెబ్బాపటేల్ సందడి చేసింది. గురువారం చందన బ్రదర్స్ ఏర్పాటు చేసిన వస్త్రాల ఎగ్జిబిషన్ సేల్‌ను ఆమె ఆలూరు రోడ్డులోని వీఎస్‌బీ ఫంక్షన్ హాలులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన హెబ్బాను చూసేందుకు యువకులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగులో రెండు సినిమాలు, తమిళంలో మరో సినిమాలో నటిస్తున్నట్లు తెలిపారు.
- ఆదోని

జనసంద్రమైన కోసిగి

- కన్నులపండువగా సాగిన కోసిగయ్య రథోత్సవం
- మొక్కులు తీర్చుకున్న నూతన దంపతులు


రథోత్సవంలో పాల్గొన్న కొత్తగా పెళ్లయిన దంపతులు


రథోత్సవంలో పాల్గొన్న అశేష జనవాహిని

కోసిగి మే 23: కోసిగయ్య రథోత్సవానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో కోసిగి జనసంద్రంగా మారింది. కోసిగిలోని 3వ వార్డులో వెలసిన ఆంజనేయస్వామి (కోసిగయ్య) స్వామికి రెండు రోజులుగా ప్రత్యేక పూజలు జరిగాయి. అందులో భాగంగా గురువారం ఉదయం నుంచే కోసిగయ్య స్వామికి ఆకుపూజ, నదిజలాలచే అభిషేకాలు, మంగళహారతి వంటి పూజలు చేశారు. అనంతరం పౌర్ణమి పర్వదినం కావడంతో గురువారం సాయంత్రం 5:30 గంటలకు తేరుబజారు మైదానంలో కోసిగయ్య స్వామి రథోత్సవాన్ని అశేష జనవాహిని మధ్య కొనసాగించారు. ఈ రథోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి వేర్వేరు సమయాల్లో రథోత్సవానికి పూజలు చేశారు. వీరికి స్థానిక నాయకులు పూలమాలలు, శాలువలతో సన్మానించారు. ఆలయ ఈవో దినేష్ కుమార్, సుబ్బయ్య ఆచారి, ఆలయ అర్చకులు శ్రీరాములు నేతృత్వంలో ధర్మకర్తల వంశస్థులైన శ్రీనివాసరాజు దొర, మురళి దొర సమక్షంలో పూర్ణకుంభం, కలశాలతో డప్పు వాయిద్యాల నడుమ రథోత్సవాన్ని కొనసాగించారు. కొత్తగా పెళ్లయిన నూతన దంపతులు జంటగా వచ్చి రథోత్సవాన్ని తిలకించడం ఆనవాయితీగా వస్తోంది. రథోత్సవంలో కొత్తగా పెళ్లయిన జంటలు సందడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- ప్యాలకుర్తి వద్ద బస్సు బోల్తా
- ఇద్దరు బాలికలు దుర్మరణం
- 15 మందికి తీవ్రగాయాలు
- హైదరాబాద్ నుంచి ఆదోనికి వస్తుండగా ఘటన


ప్యాలకుర్తి వద్ద బోల్తాపడ్డ బస్సు

కోడుమూరు (రూరల్), మే 23: హైదరాబాద్ నుంచి ఆదోనికి వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కోడుమూరు మండలం ప్యాలకుర్తి వద్ద ఒక్కసారిగా బోల్తాపడింది. ఈ ఘటనలో ఇద్దరు బాలికలు సంఘటనా స్థలంలో దుర్మరణం పాలయ్యారు. 15 మందికి తీవ్ర గాయాలు కాగా మరో 12 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి బిస్మిల్లా ట్రావెల్స్ బస్సు హైదరాబాదు నుంచి ప్రయాణికులతో ఆదోనికి బయలుదేరింది. అయితే మార్గమధ్యంలో ప్యాలకుర్తి స్టేజీ దాటాక ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసిన బస్సు అదేవేగంతో రోడ్డుపక్కన ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో బస్సులో ప్రయాణికులు ఒకరిపై ఒకరు పడ్డారు. చాలామందికి తీవ్రగాయాలు కావడంతో హాహాకారాలు మిన్నంటాయి. ఘటనాస్థలి నుంచి డ్రైవర్ పారిపోయాడు. సమాచారం అందుకున్న సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ బాలనరసింహులు సిబ్బందితో చేరుకుని స్థానికుల సాయంతో క్షతగాత్రులను బయటకు తీయించారు. తీవ్రంగా గాయపడిన వారిలో భారతి (అమీర్‌పేట్), గౌస్‌మోదీన్ (ముగతి), బదినేహాల్ మౌనిక (కోసిగి), ముదగల్ల పుష్పావతి (కోసిగి), పినిశెట్టి లక్ష్మి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (అమలాపురం), సాయిగణేష్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (ఎమ్మిగనూరు), కొమ్ముపాలెం అశోక్‌కుమార్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఉద్యోగి (ఆదోని), అమడగుంట్ల అశోక్‌కుమార్ (కోడుమూరు), అక్కెం వెంకటరెడ్డి (బాపురం), రెహమాన్ (ఎమ్మిగనూరు), రాజు (ఆదోని) కృష్ణవేణి (హైదరాబాదు) ఉన్నారు. గాయపడ్డవారిని పోలీసులు, స్థానికులు 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిని ఎస్పీ కృష్ణకాంత్ పరిశీలించి ప్రమాదతీరును తెలుసుకున్నారు. ఎస్ఐ బాలనరసింహులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం కారణంగానే బస్సు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది.




ఘటనా స్థలంలో మృత దేహాలు

సెలవుపై వచ్చి పరలోకానికి...

బస్సు ప్రమాదంలో ఇద్దరు చిన్నారుల మృతి అందరిని కలచివేసింది. ఖైదుకూరుకు చెందిన సురేంద్ర, కవిత దంపతుల కూతురు గోవర్ధని, వెంకటేష్, సావిత్రి దంపతుల కుమార్తె లక్ష్మి వేసవి సెలవులను గడపడానికి హైదరాబాదులోని బాలానగర్‌లో ఉంటున్న దగ్గరి బంధువు కృష్ణవేణి ఇంటికి వెళ్లారు. అయితే ఆమె శుక్రవారం ఆదోనిలో ఒకేషనల్ పరీక్షకు హాజరుకావాల్సి ఉంది. దీంతో తన కుమారుడు మనోహర్, అన్న కొడుకు, కూతురు జ్ఞానేంద్ర, గోవర్ధని (7), చిన్నాన్న కూతురు లక్ష్మి (13), మేనమామ కూతురు లీలావతిలతో బిస్మిల్లా ట్రావెల్స్‌లో ఆదోనికి బయలుదేరింది. ప్రమాదంలో గోవర్ధని, లక్ష్మి తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందగా వెంటవచ్చిన కృష్ణవేణికి తీవ్ర గాయాలయ్యాయి. కొడుకు మనోహర్, జ్ఞానేంద్ర, లీలావతిలకు స్వల్పగాయాలయ్యాయి. దీంతో చిన్నారుల బంధువుల రోదనలు మిన్నంటాయి. చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


గోవర్ధని (ఫైల్)


లక్ష్మి (ఫైల్)


ఘటనా స్థలంలో ఎస్పీ పరిశీలన

జగన్ స్క్రిప్టుతోనే వైసీపీ దాడులు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు యాదవ్

కర్నూలు(అర్బన్), మే 23: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డైరెక్షన్, స్క్రిప్టు ఆధారంగానే రాష్ట్రంలో వైసీపీ దాడులు చేస్తోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. 13న జరిగిన పోలింగ్‌లో అరాచకాలు సృష్టించి ఓటర్లలను భయ భ్రాంతులకు గురి చేసి, వారు ఓటింగ్‌కు రాకుండా దూరం ఉండేందుకు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. ఓటమి భయంతో పోలింగ్ కేంద్రంలో ఏకంగా ఈవీఎంల ను మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ధ్వంసం చేశారని, పైగా ఏజెంట్‌పై దాడి చేశారని అన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని కేసు నమోదు చేసిందని తెలిపారు. తెనాలి వైసీపీ ఎమ్మెల్యే అన్నాబత్తిని శివకుమార్ ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారిపై దాడి చేశారని, గురుజాలలో కాసు మహేశ్వరరెడ్డి తన అనుచరులను వెంటబెట్టుకుని వెళ్లి ఓటర్లను భయ భ్రాంతులకు గురి చేశారని అన్నారు. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ ఓడిపోతామనే భయంతోనే వైసీపీ బలగాలు జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నాయని అన్నారు. ఓట్ల లెక్కింపు రోజు కూడా ఎన్నికల కమిషన్ ప్రత్యేక బలగాలను మోహరించి ఎలాంటి దాడులు, అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణ పాల్గొన్నారు.

నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు

- బెల్లం ఊట ధ్వంసం, ద్విచక్రవాహనం సీజ్, ఇద్దరు అరెస్టు
- సెబ్ సూపరింటెండెంట్

కర్నూలు(అర్బన్), మే 23: నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్ హెచ్చరించారు. గురువారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో కోడుమూరు సీఐ రామాంజనేయులు, కర్నూలు డీటీఎఫ్ స్కాడ్ ఎస్ఐ వీరస్వామి అధ్వర్యంలో వెల్దుర్తి మండలంలోని ఎల్ బండ తండాకు చెందిన వడిత్యస్వామి నాయక్, రామళ్ల కోట గ్రామానికి చెందిన మద్దిలేటి స్వామిని అదుపులోకి తీసుకొని ఆయా గ్రామాల్లో జరిపిన దాడుల్లో 25 లీటర్ల నాటుసారా, టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్రవాహనం సీజ్ చేసి, 480 లీటర్ల నాటు సారా తయారీకి సిద్ధం చేసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారని తెలిపారు. ఈ కేసుల్లో పట్టు బడిన ఇద్దరిని పత్తికొండ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది హనుమంతు, శంకర్, గోపాల్ నాయక్, వెంటరాయుడు, బషీర్ బాషా, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

డోన్(రూరల్), మే 23: డోన్ పట్టణం గుత్తి రోడ్డు సెంజో స్కూల్ ఎదుటి ప్రదేశంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. క్రిష్ణగిరి మండలం కటారుకొండ గ్రామానికి చెందిన భీమలింగం (40) మూడు రోజుల క్రితం ఇల్లు వదిలి డోన్‌కు వచ్చి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతునికి అప్పులు ఉన్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. గత మూడు రోజుల క్రితమే మృతి చెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ భాస్కర్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

యువతి తండ్రిపై దాడి

పత్తికొండ, మే 23: కూతురు వెంటపడి ఇబ్బంది పెట్టవద్దని మందలించాడన్న కోపంతో యువతి తండ్రిపై ఓ యువకుడు దాడి చేసి గాయపరిచిన సంఘటన పత్తికొండలో గురువారం చోటు చేసుకుంది. సీఐ మురళీమోహన్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పత్తికొండ పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమార్తెను పత్తికొండ పట్టణానికి చెందిన సుధాకర్ కొద్దిరోజులుగా లైంగికంగా వేధించడంతోపాటు ఫొటోలను వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో పెడతానంటూ బ్లాక్‌మెయిల్ చేసేవాడు. ఈ క్రమంలో ఆ యువతి నుంచి బెదిరించి డబ్బులు కూడా కాజేశాడు. అయినప్పటికి వేధింపులు ఆపకపోవడంతో బాధితురాలు విషయాన్ని తండ్రికి తెలిపింది. దీంతో తన కుమార్తె జోలికివస్తే బాగుండదని యువకుడు సుధాకర్‌ను మందలించాడు. దీంతో సుధాకర్ కుటుంబ సభ్యులైన తండ్రి చిన్ననరసప్ప, ఈశ్వరమ్మ, పెదనాన్న పెద్దనరసప్పలు సుబ్రహ్మణ్యంపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు నలుగురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నేటినుంచి పాలిసెట్ కోర్సులో ప్రవేశాలు

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 23: పాలిసెట్-2024లో అర్హత సాధించిన విద్యార్థులకు ఈ నెల 24వ తేదీ శుక్రవారం నుంచి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు ఎస్‌జీపీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీఎస్ఎస్ ప్రసాద్ గురువారం తెలిపారు. స్థానిక తాండ్రపాడులోని ఎస్‌జీపీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులు షెడ్యూల్ ప్రకారం మే 24వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.250, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.700 ఫీజులు చెల్లించాలన్నారు. విద్యార్థుల ధృవపత్రాల పరిశీలన మే 27వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు షెడ్యూల్ ప్రకారం మే 31వ తేదీ నుంచి జూన్5వ తేదీ వరకు ఆయా కళాశాలలకు ఆప్షన్లు ఇచ్చుకోవచ్చన్నారు. జూన్ 5వ తేదీన ఆప్షన్లను మార్చుకునే అవకాశం ఉందన్నారు. 7వ తేదీన కళాశాలల్లో సీట్లు కేటాయింపు జరుగుతుందని ప్రిన్సిపాల్ వివరించారు.

విద్యుత్‌శాఖలో 29 పోస్టులు ఖాళీ



కల్లూరు, మే 23: ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యుత్ శాఖలో 29 ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో మొత్తం 99 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు గాను కేవలం 74 మంది మాత్రమే ఉండగా 25 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారిక సమాచారం. కర్నూలు టౌన్, ఆదోని, ఎమ్మిగనూరు డివిజన్‌లకు ఈఈలు లేక ఏడీఈలకు ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇచ్చారు. కాగా ఆలూరు ఏడీఈ ఇటీవల సస్పెండయ్యారు. మండల స్థాయిలో ఏఈలు లేకపో వడంతో ప్రజలు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులకు ప్రజలు తమ సమస్యలు తెలియజేసినా పరిష్కరించేందుకు ఏఈలు లేక ఏడీఈలు అం దుబాటులో ఉండకపోవడంతో అవస్థలు పడుతున్నారు. విద్యుత్ వినియో గదారుల సమస్యలు పరిష్కారం కావడంలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

జేఈలకు అనుభవం లేకపోవడంతో పనుల్లో జాప్యం: ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 25 మండలాల్లో ఏఈలు లేకపోవడంతో ఉన్నతాధికారులు అక్కడ జేఈలకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పారు. అయితే విద్యుత్ సమస్యలపై తమ వద్దకు వచ్చిన ప్రజలు వస్తే జేఈలు ఏడీఈకి చెప్పాలని, అనుమతి వస్తే చేస్తామని, సంతకం కాలేదని చెప్పి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రజలు ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్, కొత్తలైన్లు కావాలని జేఈలను సంప్రదిస్తే పనులు చేయడంలో తీవ్రజాప్యం జరుగుతున్నట్లు విమర్శలున్నాయి. జేఈలకు అనుభవం లేకపోవడంతో సొంత నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. దీంతో పనులు మందకొడిగా జరుగుతున్నాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రం నుండి ఉన్నతాధికారులు వచ్చినా అక్కడికి ఏడీఈలు హాజరవ్వాల్సిన పరిస్థితులున్నాయి.

పనివత్తిడి తట్టుకోలేక సెలవులో ముగ్గురు ఈఈలు: ఉమ్మడి కర్నూలు జిల్లాలో పనివత్తిడి తట్టుకోలేక ముగ్గురు ఇంజనీర్లు సెలవులో వెళ్లినట్లు సమాచారం. కర్నూలు టౌన్, ఎమ్మిగనూరు, ఆదోనికి చెందిన ముగ్గురు ఈఈలు ఆయా డివిజన్‌లలో విధుల్లో హాజరైన తరువాత పనివత్తిడి తట్టుకోలేక సెలవుల్లో వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో అయా డివిజన్లలో ఉన్నతాధికారులు ఏడీఈలకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్టు


నిందితులను చూపిస్తున్న డీఎస్పీ షర్ఫుద్దీన్

నంద్యాల, మే 23(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి అఖిలప్రియ బాడీగార్డ్ నిఖిల్ హత్యాయత్నం కేసులో నిందితులైన చంద్రకుమార్, షేక్ మాలిక్‌బాషా, తప్పెట నరసింహ అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ షర్ఫుద్దీన్ గురువారం తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదిన మాజీ మంత్రి అఖిలప్రియ ఇంటి ముందు నిఖిల్‌పై హత్యాయత్నం ఘటనలో ముగ్గురిని అరెస్టు చేశామని అన్నారు. గత ఏడాది యువగళం పాదయాత్రలో ఏవీ సుబ్బారెడ్డిపై దాడి చేసిన నిఖిల్‌ను చంపేందుకు తన అనుచరులతో ఏవీ కుట్ర పన్నినట్లు తెలిసిందని డీఎస్పీ వివరించారు. ఈ హత్యాయత్నం కేసులో ఈ నెల 17న ఇద్దరిని అరెస్టు చేశామని, మరో ముగ్గురిని ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాలు వద్ద అరెస్టు చేశామని తెలిపారు. మరో ఇద్దరు నిందితులు ఏవీ సుబ్బారెడ్డి, కర్నూలు ఆటో డ్రైవరు చంటి పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ రమేష్‌బాబు, పట్టణ ఎస్ఐ నగీనా, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేయండి

కర్నూలు(కలెక్టరేట్), మే 23: రాయలసీమ యూనివర్సిటీలో జూన్ 4వ తేదీన నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను ఈ నెల 26వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సృజన అధికారులను ఆదేశించారు. గురువారం ఆర్వోలు, ఏఆర్వోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కౌంటింగ్ నోడల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్లుతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ హాలులో అన్ని ఏర్పాట్లను ఈ నెల 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్లోకి ఆర్వో, అబ్జర్వర్, ఒక ఏఆర్వో, కౌంటింగ్ స్పెషల్ ఆఫీసర్లకు మాత్రమే మొబైల్ ఫోన్ అనుమతి ఉంటుందని అన్నారు. నియోజకవర్గాల వారీగా ఏజెంట్ ఐడెంటిఫికేషన్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్వోలు నారపురెడ్డి మౌర్య, భార్గవ్ తేజ, శివ్‌నారాయణ్‌శర్మ పాల్గొన్నారు.

సిబ్బందికి శిక్షణ

కర్నూలు(కలెక్టరేట్), మే 23: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై శుక్రవారం నగరంలోని జీఆర్‌సీ కన్వెన్షన్ హాల్లో ఎన్నికల సిబ్బందికి అధికారులు శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. గురువారం జీఆర్‌సీ కన్వెన్షన్ హాల్లో శిక్షణా తరగతులకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.జి. సృజన పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 కౌంటింగ్‌కి సంబంధించి విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణా తరగతులులో కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తామన్నారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ఏడుగురు డీబార్

కర్నూలు(అర్బన్), మే 23: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఏడుగురు విద్యార్థులు డీబార్ అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో 61 పరీక్షా కేంద్రాల్లో రెండో సెమిస్టర్‌కు 2131కు 1932 మంది, ఆరో సెమిస్టర్‌కు 913కు 852 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు.

జిల్లా ట్రెజరీలో భద్రంగా పోస్టల్ బ్యాలెట్లు

కర్నూలు(కలెక్టరేట్), మే 23: జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లు అన్ని జిల్లా ట్రెజరీలో భద్రంగా, సురక్షితంగా ఉన్నాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన గురువారం తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌లు భద్రపరిచిన జిల్లా ట్రెజరీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సీసీ కెమెరాలతో పాటు డబుల్ లాక్ సిస్టం కూడా ఉందన్నారు. 24 గంటలు ఆర్మడ్ గార్డు పర్యవేక్షణ ఉంటుందని ఆమె వెల్లడించారు.

అన్న చేతిలో తమ్ముడి మృతి

కోడుమూరు (రూరల్), మే 23: మండలంలోని అనుగొండలో అన్న దాడి చేసిన ఘటనలో తమ్ముడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన భాస్కర్, వెంకటరాముడు అన్నదమ్ములు. వీళ్ల మధ్య కల్లం దొడ్డి స్థలం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. వెంకటరాముడు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ భార్యాపిల్లలను పోషిస్తున్నాడు. భార్య శోభ ముగ్గురు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లడంతో బుధవారం రాత్రి వెంకటరాముడు కల్లందొడ్డిలో నిద్రపోయాడు. అర్ధరాత్రి సమయంలో అన్న భాస్కర్, తమ్ముడితో గొడవకు దిగి కర్రతో తలపై కొట్టాడు. తీవ్రంగా గాయపడిన వెంకటరాముడు (37) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య శోభ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ బాలనరసింహులు తెలిపారు.

చిన్నారిపై అత్యాచారయత్నం

హాలహర్వి, మే 23: అభం... శుభం... తెలియని చిన్నారిపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. మండలంలో ఈ ఘటన గురువారం జరిగింది. యాభై ఏళ్ల వయసు ఉన్న నిందితుడు చిన్నారికి మాయామాటలతో లోబరుచుకొనేందుకు ప్రయత్నించాడు. పాప అరవడంతో చుట్టుపక్కల వారు పరుగెత్తుకుంటూ వచ్చేలోగా, ఆ వ్యక్తి పరారయ్యాడు. ఆ చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై నరేంద్రతెలిపారు.

చుక్కల దుప్పిపై కుక్కల దాడి

ఆత్మకూరు, మే 23: నల్లమల అటవీ సమీప గ్రామమైన ముష్టేపల్లిలోకి దారి తప్పి వచ్చిన ఓ చుక్కల దుప్పిపై కుక్కలు గురువారం దాడి చేశాయి. ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి రేంజ్‌లోని ముష్టేపల్లి గ్రామంలోకి ఓ చుక్కల దుప్పి దారి తప్పి వచ్చింది. అక్కడున్న కుక్కలు దుప్పి మీద దాడిచేసి గాయపరిచాయి. కుక్కల బారి నుంచి తప్పించుకొని గ్రామంలోని ఓ ఇంటి బాత్‌రూమ్‌లోకి వెళ్లి దాక్కుంది. గ్రామస్థులు కుక్కల నుంచి చుక్కల దుప్పిని రక్షించి అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు గాయపడిన చుక్కల దుప్పిని బైర్లూటిలోని వన్యప్రాణి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. కోలుకున్న అనంతరం దుప్పిని తిరిగి అడవిలో వదిలేశారు.

నకిలీ ఎస్ఐ హల్‌చల్

- జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడిపై దాడి
- అరెస్టు చేసిన పోలీసులు


నకిలీ ఎస్ఐగా చలామణి అవుతున్న వ్యక్తి(టీషర్ట్ వేసుకున్న వ్యక్తి)

నంద్యాల (నూనెపల్లె), మే 23: నంద్యాలలో నకిలీ ఎస్ఐ రామకృష్ణ గురువారం హల్‌చల్ చేశాడు. ఓ జిరాక్స్ సెంటరు వద్దకు వచ్చి తాను ఎస్ఐనని జిరాక్స్ కాపీ ఒక రూపాయకే ఇవ్వాలంటూ దౌర్జన్యానికి పాల్పడ్డాడు. నంద్యాలకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి బోయ రామకృష్ణ నకిలీ ఎస్ఐగా చలామణి అవుతున్నాడు. గురువారం నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ మాల్‌లో జిరాక్స్ సెంటరు వద్దకు వచ్చి తాను ఎస్ఐనని రూ ఒక్క రూపాయకే జిరాక్స్ కాపీ ఇవ్వాలని దౌర్జన్యం చేశాడు. ప్రశ్నించిన షాప్ నిర్వాహకుడు ఉదయ్‌ని నకిలీ ఎస్ఐ, అతని అసిస్టెంట్ గాయపరిచారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న వ్యాపారులు దాడిని అడ్డుకొని, ఏ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్నారని అడిగారు. దానికి అతను పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. వెంటనే వారు ఎస్పీకి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పారు. ఘటనా స్థలానికి టూటౌన్ పోలీసులు చేరుకుని నకిలీ ఎస్ఐ బోయ రామకృష్ణని, అతని అసిస్టెంట్ బోయ హరేంద్రలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళారు. దాడి చేసిన వ్యక్తి బోయ రామకృష్ణ 2014 నుంచి 2016 వరకు ఏపీఎస్ ఆర్టీసీలో సెక్యూరిటీ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశాడని, విధులకు సరిగా హాజరు కాక పోవడంతో 2019లో ఉద్యోగం నుంచి రిమూవ్ చేసినట్లు పోలీసు విచారణలో వెల్లడైంది. దాడి ఘటనపై బాధితుడు ఉదయ్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



పారదర్శకంగా ఓట్ల లెక్కింపు: ఆర్వో



ఆర్‌యూలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్వో

కర్నూలు(కల్చరల్), మే 23: రాయలసీమ విశ్వవిద్యాలయంలోని లైఫ్ సైన్సెస్ బ్లాక్‌లోని మూడో అంతస్థులో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. గురువారం 137-కర్నూలు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఏ.భార్గవ్‌తేజ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల నిఘా, వీడియో కవరేజ్‌తోపాటు ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలనలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. అనంతరం భారత ఎన్నికల సంఘం మార్గదర్శ కాల మేరకు రోజువారి తనిఖీల్లో భాగంగ గురువారం ఆర్‌యులో కర్నూలు అసెంబ్లీ, పార్లమెంటుకు సంబందించిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను ఆర్వో పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఉన్న లాగ్ బుక్స్‌లో ఆర్వో సంతకాలు చేశారు.

ఉద్యోగులు భాగస్వాములు కావాలి

కర్నూలు(న్యూసిటీ), మే 23: భారత్ సంచార్ నిగమ్ సంస్థ లిమిటెడ్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సంస్థ జనరల్ మేనేజర్ జి.రమేష్ అన్నారు. ఆల్ ఇండియా గ్రాడ్యూయేట్ ఇంజనీర్స్ అండ్ టెలికాం ఆఫీ సర్స్ అసోసియేషన్(ఏఐజీఈటీఓఏ) నాలుగో సర్వసభ్య సమావేశం గురువారం శ్రీనివాసనగర్‌లోని ఈ10బీ టెలిఫోన్ ఎక్సేంజ్ కార్యాలయంలో సర్కిల్ ఉపాధ్యక్షుడు జాన్సన్ అధ్యక్షతన జరిగింది. స్థిరమైన అభివృద్ధి టెలికాం విప్లవంలో బీఎస్ఎన్ఎల్ పాత్ర అనే అంశంపై పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈసందర్భంగా జీఎం జి.రమేష్ మాట్లాడుతూ టెలికాం వ్యవస్థలో విభిన్నమైన మార్పులు వచ్చాయన్నారు. సంస్థను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. జూన్ నుంచి జిల్లా వ్యాప్తంగా 4జీ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో డీజీఎం కే.రాజేశ్వరరావు, ఏపీ సర్కిల్ సెక్రటరీ ఎంవీ సత్యనారాయణ, సర్కిల్ ఉపాధ్యక్షుడు ఎస్‌కేఎస్‌వీ కే.సత్యనారాయణ, ఎస్ఎన్ఈఏ సెక్రటరీ శశిధర్, బీఎస్ఎన్ఈయూ సెక్ర టరీ రామరాజు, ఎన్ఎఫ్‌టీయూ సెక్రటరీ ఆదినారాయణ పాల్గొన్నారు.

ముగిసిన ఏపీఈఏపీ సెట్

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 23: రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, బీ-ఫార్మసీ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీఈఏపీ సెట్ ఆన్‌లైన్ పరీక్ష గురువారం ముగిసింది. కర్నూలు జిల్లాలో మొత్తం 19606 మంది నమో దు చేసుకున్నారు. ఇందులో అగ్రికల్చర్, బీ-ఫార్మసీ విభాగాలకు సంబంధించి 7,248 మంది, ఇంజనీరింగ్‌కు 12,249 మంది నమోదు చేసుకున్నారు. జిల్లాలో కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోనిలో పరక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 16, 17 తేదీల్లో అగ్రికల్చర్, బీ-ఫార్మసీ కోర్సులకు, 18 నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు జరిగాయి. పరీక్షలు ప్రశాంతంగా జరగడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.

ఆధునికీకరించిన గదులను ప్రారంభించిన కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), మే 23: రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆధునీకీకరించిన గదులను గురువారం కలెక్టర్ జి.సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో రహదారుల భవనాల శాఖ ఆధ్వర్యంలో 5 గదులు, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక గదిని ఆధునీకికరించామన్నారు. కార్యక్రమంలో జేసీ నారపురెడ్డి మౌర్య, మున్సి పల్ కమిషనర్ భార్గవ్‌తేజ, డీఆర్వో మధుసూదన్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్‌బాబు, ఈఈ ఎలక్ట్రికల్ ఝాన్సీ రాణి, డీఈఈ రవిచంద్ర, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాగితాల్లోనే రైతు సంక్షేమం

కర్నూలు(అగ్రికల్చర్), మే 23: వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమం కాగితాల్లో తప్పితే.. ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ ధ్వజమెత్తారు. గురువారం కర్నూలు నగరంలోని రైతు సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో ప్రధాన పంటలైన వేరుశనగ, పత్తి, మొక్కజొన్న, కందులు, వరి తదితర పంటల్లో కేవలం వేరుశనగ విత్తనాలను మాత్రమే అరకొరగా వైసీపీ ప్రభుత్వం రాయితీపై రైతులకు ఇస్తోందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు లక్షన్నర ఎకరాల్లో వేరుశనగ పంట సాగవుతుండగా.. ప్రభుత్వం మాత్రం కేవలం అరకొరగా 16,500 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మాత్రమే 40 శాతం రాయితీపై ఇవ్వడం దారుణమన్నారు. మార్కెట్‌లోనే క్వింటం వేరుశనగ విత్తనాల ధర రూ.7,500 కాగా ప్రభుత్వం మాత్రం రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు క్వింటం రూ.9,500కు కొని రైతులకు అంటగడుతోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఖరీఫ్, రబీ సీజన్లలో ప్రధాన పంటల విత్తనాలను రాయితీపై రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

రేపటి నుంచి గోకారం సాహెబ్ ఉరుసు

కర్నూలు(రూరల్), మే 23: కర్నూలు రూరల్ మండలం బి.తాండ్రపాడు గ్రామంలో ఈనెల 25 నుంచి గోకారము సాహెబ్ ఉరుసు జరగనున్నట్లు సర్పంచు ఆకెపోగు జయన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 25న రాత్రి గంధం 26న సాయంత్రం కిస్తీలు, 27న ఉదయం జియారత్ నిర్వహిస్తామ న్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉరుసును జయప్రదం చేయాలని సర్పంచు కోరారు.

27న తహసీల్దార్ల కార్యాలయాల్లో మెమోరాండాలు

కర్నూలు(న్యూసిటీ), మే 23: రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 27న అన్ని తహసీల్దారు కార్యాల యాల వద్ద మెమోరాండాలు సమర్పించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.నాగేంద్రయ్య, పంపన్నగౌడులు గురువారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుందని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో విత్తనాలు సరఫరా చేయలేదని, అదేవిధంగా పంటల రుణాలు కూడా ఇవ్వడంలేదని అన్నారు.

వైభవంగా చెన్నకేశవుడి రథోత్సవం

ఓర్వకల్లు, మే 23: మండల కేంద్రమైన ఓర్వకల్లులో వెలసిన శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవస్వామి రథోత్సవం అశేష భక్తజన వాహిని మధ్య వైభవంగా జరిగింది. గురువారం ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పూజలు చేశారు. పల్లకిలో అధిష్టించి బాజా భజంత్రీల మధ్య ఊరేగించారు. స్వామి, అమ్మవార్లను రథంపై అధిష్టించారు. స్వామి, అమ్మవార్లకు పురోహితులు విష్ణుశర్మ, అర్చకులు నారాయణ శర్మలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు నుంచి రథాన్ని లాగి ఊరేగించి యథా స్థానంలో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాసుదేవ రెడ్డి, ఆలయ ఈవో మద్దిలేటి, గ్రామ పెద్దలు శంకర్ రెడ్డి, మీనుగ శేఖర్ రెడ్డి, భైరాపురం చంద్రశేఖర్ రెడ్డి, నంగనాతగౌడు, తోట కృష్ణారెడ్డి, ధర్మకర్తలు దేవేంద్రరెడ్డి, సులోచన, తిరుమలేష్, రామాంజనేమ్మ, సులోచనమ్మ వెంక టలక్ష్మి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఓర్వకల్లులో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



శకునాలలో కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

కమనీయం.. చెన్నకేశవుడి కల్యాణం: మండలంలోని శకునాల గ్రామంలో శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవస్వామి ఉత్సవాల సందర్భంగా గురువారం తెల్లవారుజామున స్వామి, అమ్మవార్ల కలాణ్యం కమనీయంగా సాగింది. స్వామి, అమ్మ వార్లకు ఈవో మద్దిలేటి పట్టువస్త్రాలు అందజేశారు. స్వామి, అమ్మవార్లకు పురోహితులు మనోహరశర్మ పూజలు నిర్వహించారు. మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

● మండలంలోని శకునాల గ్రామంలో చెన్నకేశ వస్వామి ఉత్సవాల సందర్భంగా రథోత్సవం కన్నుల పండువగా సాగింది. రథాన్ని లాగి యథా స్థితిలో నిలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈవో మద్దిలేటి, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజారెడ్డి బందోబస్తు నిర్వహించారు.

భక్తితత్వానికి జీవం పోసిన మహనీయుడు అన్నమయ్య

కర్నూలు(కల్చరల్), మే 23: భక్తితత్వానికి జీవం పోసిన మహనీయుడు తాళ్లపాక అన్నమాచార్యులు అని గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజు గుప్తా అన్నారు. గురువారం నగర శివారులోని మామిదాలపాడులో గల గోదా గోకుల క్షేత్రంలో తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి వేడుకలు నిర్వహించారు. అన్నమాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మారం నాగరాజు గుప్త మాట్లాడుతూ తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి వేడుకలు గోదా గోకులంలో నిర్వహించడం ఆనందకరమన్నారు. ఈ వేడుకల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానములు, అన్నమాచార్య ప్రాజెక్టు కర్నూలు జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తనలు, జీవత చరిత్ర హరికథాగానం, బృందావనం చేశారు. శ్రీవెంకటేశ్వర సంగీత నృత్యాలయం విద్యార్థులు నాట్య విన్యాసాలను ప్రదర్శించారు. ముందుగా అన్నమయ్యకు అర్చన పూజ, తిరుమా వీధులలో నఖరసంకీర్తన నిర్వహించారు. కార్యక్రమంలో గోదా పరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పేరుమాళ్ల బాల సుధాకర్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, ఇటిక్యాల పుల్లయ్య, చిత్రాల వీరయ్య, భీమిశెట్టి ప్రకాష్, తలుపుల శ్రీనాథ్, వేముల రవిప్రకాష్, అర్చకులు కిరణ్ భట్టర్, శేషాచార్యులు, లక్ష్మీనారాయణ చార్యులు, భక్తులు పాల్గొన్నారు. కర్నూలుకు చెందిన సంగీత అధ్యాపకులు సి.సరస్వతమ్మతో పాటు కళాకారులను గోదాగోకులం బృందం సన్మానించారు.



అన్నమయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

హోరాహోరీగా పొట్టేళ్ల పోటీలు



బరిలో తలపడుతున్న పొట్టేళ్లు

కోడుమూరు (రూరల్), మే 23: మండలంలోని ముడుమలగుర్తిలో లక్ష్మీనరసింహస్వామి వేడుకల సందర్భంగా గురువారం పొట్టేళ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఐజకు చెందిన భజరంగి పొట్టేలు మొదటి స్థానం, ముడుమలగుర్తి భైరవ పొట్టేలు రెండోస్థానం, ముడుమలగుర్తి గుర్రం నాగరాజు పొట్టెలు మూడో స్థానం సాధించాయి. పొట్టేళ్ల యజమానులకు వరుసగా కురువ వినోద్‌కుమార్ రూ.10 వేలు, హరిరంగడు రూ.7వేలు, నాగరాజు రూ.5వేలు నగదు అందజేశారు.

పాతపద్ధతిలోనే డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ



ఆర్‌టీఏ ఉపకమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కర్నూలు(న్యూసిటీ), మే 23: పాతపద్ధతిలోనే డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో గురువారం బి.తాండ్రపాడు ఆర్టీఏ కార్యాలయంలో ఉపకమిషనర్ శ్రీధర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రాధాక్రిష్ణ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పే ప్రక్రియను ఆపేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జూన్ 1 నుంచి ప్రైవేట్ సంస్థల్లో డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసేలా నిబంధనలు తీసుకు రావడం దారుణమన్నారు. ఆర్‌టీఏ కార్యాలయాలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం వల్ల ఫీజులు పెరగడమే కాకుండా అనర్హులు డ్రైవింగ్ లైసెన్సు తీసుకుంటారన్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఆర్.నరసింహులు, ఉపాధ్యక్షుడు బి.రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి కే.ప్రభా కర్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి పౌర్ణమి పూజలు



ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

ఓర్వకల్లు, మే 23: మండలంలోని కొమ్ముచెరువు, కాల్వ, భైరాపురం గ్రామా ల్లో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కొమ్ముచెరువు ఆంజనేయస్వామి ఆలయానికి జిల్లాలోని నలు మూలల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ఘనంగా పూల శంకరయ్య ఆరాధనోత్సవం

కల్లూరు, మే 23: పందిపాడు గ్రామంలో వెలసిన పూల శంకరయ్య తాత 47వ ఆరాధనోత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం శివన్నతోటలోని పూల శంకర య్య సంస్థాన్‌లో భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ, గ్రామపెద్దలు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. పూల హనుమన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో బండలాగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొం దిన వృషభాల యాజమానులకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బహుమతులను ప్రదానం చేశారు.

సచివాలయాల తనిఖీ

సి.బెళగల్, మే 23: మండలంలోని గ్రామాల్లోని సచివాలయాలను ఎంపీడీవో శంకుతల గురువారం తనిఖీ చేశారు. వారం రోజుల క్రితం ఆంధ్రజ్యోతిలో వెలువడిన 'బస్సు వేళలే సచివాలయానికి వేళలు' అనే కథనాన్ని ఎంపీడీవో శకుంతల స్పందిస్తూ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బ్రాహ్మణదొడ్డి, గుండ్రేవుల, ఈర్లదిన్నె, కొండాపురం, కొత్తకోట, చింతమానుపల్లె, పోలకల్లు, సంగాల, సిబెళగల్, బురాన్‌దొడ్డి గ్రామాల సచివాలయాలలో పని చేస్తున్న సిబ్బంది పనితీరులో మార్పు రాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనుమతి లేకుండా విద్యుత్ వినియోగిస్తే చర్యలు

సి.బెళగల్, మే 23: అనుమతి లేకుండా విద్యుత్ వినియోగిస్తే చర్యలు తప్పవని ఆ శాఖ ఏడీ జాననన్ హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని గుండ్రేవుల, కొత్తకోట, పోలకల్లు తదితర గ్రామాల్లోని రైతులు అనుమతి లేకుండా విద్యుత్ ఉపయోగించుకోరాదు అన్నారు. కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని చెక్‌డ్యామ్‌లు నిండి పోర్లిపారడంతో ఆకు కూరలు, కూరగాయాలు సాగు చేస్తున్న రైతులు నీరు కట్టుకోవడానికి మోటా ర్లను మరొక చోట నుంచి వేరే దగ్గర తీసుకెళ్లడంతో విద్యుత్ ప్రమాదాలు సం భవించే అవకాశం ఉందన్నారు. ఏడీ వెంట ఏఈలు సుకుమార్, నాయక్, లైన్ మెన్లు ఉన్నారు.

ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాలి: ఏపీటీఎఫ్

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 23: ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం డిమాండ్ చేశారు. గురువారం డీఈవోని కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారని, తక్కువ మంది ఉపాధ్యాయులు శిక్షణా తరగతులకు హాజరైనప్పటికీ ఎన్నికల ముందు ఆరోగ్య కారణాలతో కుటుంబ పరిస్థితుల దృష్ట్యా గైర్హాజర య్యారన్నారు. అందుకు డీఈవో శామూయేల్ స్పందిస్తూ కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డీఈవోను కలిసిన వారిలో ఏపీటీఎఫ్ నాయకులు తిమ్మప్ప, శ్రీనివాసరెడ్డి, సురేష్ కుమార్, శంకర్ ఉన్నారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి: ఎన్నికల విధుల్లో అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడాన్ని జిల్లా ఫ్యాప్టో తీవ్రంగా ఖండిస్తుందని, మానవతా దృక్పథంతో సస్పన్షన్ ఉత్తర్వులను ఎత్తివేయాలని జిల్లా ఫ్యాప్టో డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్.గోకారి, జనరల్ సెక్రటరీ తిమ్మప్పలు డీఈవోను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న పీవో, ఓపీవోలకు పదో తరగతి, ఇంటర్ పరీక్షల విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. డీఈవోను కలిసిన వారిలో ఎస్టీయు ఎంకే జనార్దన్, యుటీఎఫ్ రవికుమార్, నవీన్ పాటిల్, కాంతారావు, ఏపీటీఎఫ్ తిక్కస్వామి, ప్రతాప్, గోవిందునాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు

కర్నూలు(స్పోర్ట్స్), మే 23: కర్నూలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో ఈనెల 21న జరిగిన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారులు ఎంపికయ్యారు. 61 కేటగిరీ స్త్రీల విభాగంలో ధీరజ, రాధిక, జూనియర్స్ విభాగం 54 కేటగిరిలో వెంకటలక్ష్మి, పుష్ప, సీనియర్స్ 88 కేటగిరీ విభాగంలో నాగమణి, అలాగే బాలుర సబ్ జూనియర్స్‌లో 61 కేటగిరి జూనియర్స్‌లో ఇస్మాయిల్, రవి, యువరాజ్, లక్ష్మినరసింహ, మధుతేజ, సీనియర్స్ 93 కేటగిరి విభాగంలో మహేష్‌రావు, మధుతేజ, మాస్టర్స్ 66 కేటగిరిలో శంకర్‌లు ఎంపికయ్యారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ డీఎస్‌డీవో భూపతిరావు, మోసదీన్ తెరపి, జిల్లా పవర్ లిఫ్టింగ్ కార్యదర్శి బి.వేణుగోపాల్, ఉప కార్యదర్శి బి.లోకేష్, ఎస్.రేష్మ పాల్గొన్నారు.

'వంద శాతం రాయితీ ఇవ్వాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 23: ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం రాయితీ ఇవ్వాలని ఫొటో, వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మీసాల రామస్వామి కోరారు. గురువారం డీఈవో శామ్యూల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, శివయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఇసుక, మద్యం అక్రమ రవాణాపై దాడులు

కర్నూలు(అర్బన్) మే 23: జిల్లాలో ఇసుక, మద్యం అక్రమ రవాణాలో 9 మందిపై కేసులు నమోదు చేశామని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లాలో సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న 42 టన్నుల ఇసుక, ఒక టిప్పర్, 6 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నామని, ఏడుగురిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. తెలంగాణ నుంచి జిల్లాలోకి 133 మద్యం బాటిళ్లు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. అలాగే 2130 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని పేర్కొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

కోడుమూరు(రూరల్), మే 23: కోడుమూరు సెబ్ స్టేషన్ పరిధిలోని ఎల్ బండతండా, రామళ్లకోట గ్రామాల్లో గురువారం జరిపిన దాడుల్లో బెల్లం ఊట ధ్వంసం, నాటుసారా సీజ్ చేసినట్లు సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. ఆయా గ్రామాల్లో 480 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి, 25 లీటర్ల నాటుసారా, స్కూటర్ సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు వడిత్యా స్వామినాయక్, మద్దిలేటి స్వామిలపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. స్క్వాడ్ ఎస్ఐ వీర స్వామి ఉన్నారు.

శిథిలావస్థలో విద్యుత్ స్తంభం

గూడూరు, మే 23: గూడూరు నగర పంచాయతీ పరిధిలోని పదో వార్డు కాపవీధిలో విద్యుత్ స్తంభం శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. విద్యుత్ స్తంభానికి దాదాపు ఇరవై ఇళ్లకు సంబంధించిన కనెక్షన్లు ఉన్నాయి. శిథిలావస్థకు చేసిన విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



చంద్రబాబు సీఎం కానున్నారు..

బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

కర్నూలు(అర్బన్), మే 23: చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కానున్నారని, కర్నూలు ఎమ్మెల్యేగా టీజీ భరత్ గెలుస్తారని బీసీ కుల సంఘాల టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణ అన్నారు. గురువారం టీజీ శ్రీనివాసులు రజక సంఘం నాయ కులు అధ్వర్యంలో నగరంలోని బళ్లారి చౌరస్తా అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జూన్ 9న సీఎంగా చంద్ర బాబు, టీజీ భరత్ ఎమ్మెల్యేగా, పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. వీరి నాయకత్వంలోనే రాష్ట్ర, జిల్లా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో జే. శ్రీని వాసులు, దివంగుల పశుపతి ప్రభాకర్, వడ్డెర రామక్రిష్ణ, చంద్ర, మత్స్యకారుల సంఘం ధీన్ కొత్తపేట రమణ, మేద రిగేరి వెంకటేశ్వర్లు, పద్మవాలి ఊట్ల రమేష్, మాధవనాయుడు, గొందిపర్ల బంగారు మద్దిలేటి, వహర్షి రమణ, మహిళా నాయకురాలు రాధమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

శిశువు ప్రాణాలను కాపాడిన వైద్యులు

కర్నూలు(హాస్పిటల్), మే 23: 900 గ్రాముల బరువుతో జన్మించిన ఓ శిశువుకి కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు చికిత్స చేసి ప్రాణాన్ని కాపాడారు. పొద్దుటూరుకు చెందిన శ్రీచందన ముందస్తు ప్రసవంతో శిశువుకు జన్మనించింది. తక్కువ బరువు 28 వారాల్లో నెలలు కూడా నిండకుండా జన్మించిన శిశువుకు చికిత్స కోసం కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో పీడియాట్రిక్ వైద్యురాలు డా.సింధూరను సంప్రదించారు. శిశువు బరువు తక్కువగా ఉండటంతో పరిస్థితి క్లిష్టంగా ఉందని డా.సింధూర తెలిపారు. ఊపిరితిత్తులు ఇతర అవయవాలు సరిగ్గా వృద్ధి చెందకుండా ఉండటంతో తీవ్రమైన ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ రక్తస్రావం, బీపీ తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తాయి. శిశువుకు నియోనాటాలజిస్టులు డాక్టర్లు సింధూర, మురార్జి ఎన్ఐసీయులో ఉంచి చికిత్స అందించారు. ఊపిరితిత్తుల ఎదుగుదల కోసం సర్ఫాక్టెంట్ మం దును రెండు సార్లు ఇచ్చి ఇతర సమస్యలకు చికిత్స అందించారు. 11 రోజుల తర్వాత వెంటిలేటర్ మీద ఉంచి చికిత్స చేసి నెల రోజులు చికిత్స తర్వాత సాధారణ దృష్టి, మెదడు పనితీరు శిశువు 1.3 కిలోల బరువుకు చేరడంతో చిన్నారిని డిశ్చార్జి చేశారు. కార్యక్రమంలో మెడికల్ హాస్పిటల్ నియో నాటాల జిస్టులు డాక్టర్ సంధ్య, మమత, అనూష, ఎన్ఐసీయూ ఇన్‌చార్జి మౌనిక, హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ వై.మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఉల్లి నారు సిద్ధం

సి.బెళగల్, మే 23: మండలంలోని పోలకల్లు, ముడుమాల గ్రామాల మధ్యలో రైతులు ఉల్లి సాగుకు నారు సిద్ధం చేస్తున్నారు. అయితే జూన్ మొదటి వారంలో వైశాఖం పోగానే మృగశిర కార్తె రాగ వాతావరణం చల్లబ డుతోంది. ఉల్లి నాటు వేసుకున్న చావదు అనే తప నతో కొంతమంది రైతులు కలిసి దాదాపు ఒక ఎకరా పొలంలో ఉల్లినారను పెంచుకున్నారు. మరి కొంత మంది రైతులు నారను అమ్మడానికి కూడా పెంచుతున్నారు.



బీసీల ఆశాజ్యోతి కేఈ మాదన్న

కర్నూలు(అర్బన్), మే 23: బీసీల ఆశాజ్యోతి కేఈ మాదన్న అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో కేఈ మాదన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు నంద్యాల నాగేంద్ర, సత్రం రామకృష్ణుడు, బాబు రాజ్, రజక రాంబాబు, పోతురాజు రవి కుమార్ పాల్గొన్నారు.

కేఈ మాదన్న సేవలు మరువలేనివి : బీసీలకు కేఈ మాదన్న సేవలు మరువలేనివని కర్నూలు జిల్లా ఈడీగ/ గౌడ్ సంఘం అధ్యక్షుడు కేఈ కుమార్ అన్నారు. గురువారం నగరంలోని కేఈ ప్లాజాలోని జిల్లా ఈడిగా/ గౌడ్ సం ఘం కార్యాలయంలో 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గంగాధర్ గౌడ్, ప్రెసి డెంట్ మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, విజయ్ గౌడ్, రంగస్వామి గౌడ్, నరేష్ గౌడ్, సెక్యూరిటీ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

కల్లూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కేఈ మాదన్న అని కర్నూలు జిల్లా ఈడిగ, గౌడ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాసాని మహేష్‌గౌడ్ అన్నారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో కేఈ మాదన్న 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సురేష్‌గౌడ్, ప్రసాద్, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగేశ్వరరావు యాదవ్

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

కరెంట్ 'కట్' కటా !

● ఆదోనిలో కరెంట్ కష్టాలు
● 2 గంటలు అనధికార కోతలు
● ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి
● పట్టించుకునే వారే కరువు

ఆదోని, మే 23: ఆదోని పట్టణంలో కరెంట్ కష్టాలు వెంటాడుతున్నాయి. పవర్ కట్‌తో ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఒకవైపు దంచి కొడుతున్న ఎండలకు కరెంట్ కోతలు తోడవటంతో జనం అల్లాడిపోతున్నారు. ఇంట్లో ఉండలేక, బయటకు వెళ్లలేక సతమతమవుతున్నారు. రాత్రి పూట కరెంట్ కోతతో నిద్ర కరువవుతోంది. పెరుగుతున్న ఎండ వేడిమికి విద్యుత్ వినియోగం పెరిగింది. ఫలితంగా అనధికారిక విద్యుత్ కోతలు మొదలయ్యాయి. విద్యుత్ లోడ్ పెరుగుతున్నాయి అన్న సాకు చూపి అనధికారికంగా విద్యుత్ సరఫరా రెండు మూడు గంటల పాటు కోతలు విధిస్తున్నారు. ఒక్కోసారి రెండు నుంచి నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది.



ఆదోనిలోని ఎస్కేడీ కాలనీలో పదుల సంఖ్యలో ఆసుపత్రులు ఉన్న ప్రాంతంలో కరెంట్ కోతతో చిమ్మచీకట్లు ఏర్పడిన దృశ్యం

● అనధికార విద్యుత్ కోతలు

అనధికార విద్యుత్ కోతలతో జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కంటి మీద కునుకు లేని రాత్రులు గడుపుతున్నామని పల్లెవాసులు వాపోతున్నారు. ప్రతి రోజూ రాత్రి వేళలో కనీసం రెండు మూడు గంటల పాటు అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. ఓ వైపు విద్యుత్ చార్జీలు పెంచుతూ ప్రజల పై మోయలేని భారాన్ని మోపుతున్న సర్కారు, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయలేక చేతులెత్తేస్తోంది. వారం రోజుల నుంచి జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం అధికమైంది. ఫ్యాన్, ఏసీ, కూలర్‌ల వినియోగాలు పెరిగిపోయాయి. రాత్రి, పగలు తేడా లేకుండా కోత విధిస్తున్నారు. కరెంటు ఎంతసేపు తీస్తారో... ఎప్పుడు తీస్తారో.. తెలియని పరిస్థితి నెలకొంది. ఇంట్లో శుభకార్యాలు ఉంటే... వారి బాధలు వర్ణణాతీతం... బంధువులు, చిన్నారులు, ముసలివారు కరెంట్ కోత కారణంగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మధ్యాహ్న సమయంలో కరెంట్ కోతతో చెట్ల కింద సేద తీరుతున్నారు.

● ఉరిమినా... మెరిసినా... గాలి వీచినా... కరెంట్ కట్

ఉరుములు ఉరిమినా... మెరుపులు మెరిసినా.... కొంచెం గట్టిగా గాలి వీచినా... కరెంట్ కట్ అవుతోంది. చిన్నపాటి వర్షాలకు సైతం గంటల తరబడి కోతలు విధిస్తున్నారు. ఒకవేళ కొంచెం గట్టిగా గాలి వీస్తే అంతే సంగతులు. విద్యుత్ వైర్లు చాలా వరకు కిందకు వేలాడుతూ ఉండటంతో పాటు, వైర్లు ఒకదానికి ఒకటి తాకడంతో షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణంలో మండిగిరి పంచాయతీలోని రాజీవ్‌గాంధీ నగర్, తిరుమల నగర్, ఎస్కేడీ కాలనీ, క్రాంతినగర్, భాస్కర్ రెడ్డి కాలనీ, కల్లుబావి, ఆర్టీసీ కాలనీ, మండలంలోని అనేక గ్రామాల్లో విద్యుత్ కోతతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు అధికారులు పట్టణంలో సాయంత్రం లేదా రాత్రి వేళల్లో కరెంట్ కోత విధిస్తూ, దాదాపు రెండు నుంచి మూడు గంటల పాటు అనధికార కరెంట్ కోత విధిస్తున్నారు.

ఒక వైపు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్య లేదని, విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, చెబుతున్నారే కాని, ఆదోని అధికారులకు మాత్రం ఇలాంటివి ఏవీ వర్తించవన్నట్లుగా ఉంది. వారు ఎప్పుడు పడితే అప్పుడు విద్యుత్ కోతలు విధిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయం పై ఏడీఈ పురుషోత్తంను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా, విద్యుత్ కోతలు లేవని, విద్యుత్ తీగల పై చెట్టుకొమ్మలు పడటం కారణంగా మాత్రమే విద్యుత్‌లో అంతరాయం కలుగుతోందని అన్నారు.

కొత్తపంట రుణాలు ఇవ్వాలి

దేవనకొండ ,మే 23 : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కొత్తరుణాలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట గురువారం ధర్నా చేశారు. మండలంలో చాలా మంది రైతులు రుణాలు రాక బయట వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్నారని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మునిస్వామి అన్నారు. కొత్తరుణం కోసం వచ్చే ప్రతి రైతుకు రుణాలు మంజూరు చేయాలని మేనేజరు విజయ్‌భాస్కర్‌కు విన్నతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ధర్మా , రాము, కృష్ణ, రంగస్వామి, వీరన్న పాల్గొన్నారు.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Adoni, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Madiga Hanumanthu, S/o. Hanumanthu, R/o. H.No: 4/114, Nallachelimala Village Devanakonda Mdl, Kurnool Dt.**, by keeping the below mentioned property of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House bearing H.No: **4/114**, situated in Sy.No:**225** Pyki, Nallachelimala Village, Nallachelimala revenue Gramapanchayath, Devanakonda Mdl, within the limits of **Pattikonda** Sub registration district and district registration of Kurnool, bounded as follows : **East**: Road, **West** : House of Shivanna, **North**: House of Yerragudi Lakshmi, **South**: Road. **Built Measurements** : East to West 14 feet or 4.25 meters , North to South 34 feet or 10.33 meters. **Total Extent** : 476 Sq.feet. **Measurements** : East to West 36 feet or 10.94 meters, North to South 34 feet or 10.33 meters. **Total Extent : 136** Sq.Yards.

C.SOMA SEKHAR
Advocate, Cell: 94900 00338.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Adoni, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Bacchu Manohar, S/o. Bacchu Vannappa, R/o. H.No: 1/48, Marella Village, Tuggali Mdl, Kurnool Dt.**, by keeping the below mentioned property of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House bearing H.No: **1/48**, situated in Sy.No:**516/2** Pyki, Marella Village, Mukkella revenue Grama panchayath & Mazara Village, Tuggali Mdl, within the limits of **Pattikonda** Sub registration district and district registration of Kurnool, bounded as follows : **East**: House of Chinna Peddaiah, **West** : Road, **North**: House of China Ramanjaneyulu, **South**: Road. **Built Measurements** : East to West 32 feet or 9.72 meters , North to South 42 feet or 12.76 meters. **Total Extent : 1344** Sq.feet. **Measurements** : East to West 32 feet or 9.72 meters , North to South 42 feet or 12.76 meters. **Total Extent : 149.33** Sq.Yards.

C.SOMA SEKHAR
Advocate, Cell: 94900 00338.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Adoni, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Muddineni Sujatha, W/o. M.Veeranjaneyulu, R/o. H.No: 7/111, Pandikona Village, Pattikonda Mdl, Kurnool Dt.**, by keeping the below mentioned property of her as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House bearing H.No: **5/70/1**, situated in Sy.No:**394** Pyki, Pandikona Village, Pandikona revenue Gramapanchayath, Pattikonda Mdl, within the limits of **Pattikonda** Sub registration district and district registration of Kurnool, bounded as follows : **East**: House of Boya Bulleni Muni, **West** : House of Karam Nagaraju & Open site, **North**: Rastha, **South**: Rastha. **Built Measurements** : East to West 17 feet or 5.16 meters , North to South 50 feet or 15.19 meters. **Total Extent : 850** Sq.feet. **Measurements** : East to West 17 feet or 5.16 meters , North to South 50 feet or 15.19 meters. **Total Extent : 94.44** Sq.feet

C.SOMA SEKHAR
Advocate, Cell: 94900 00338.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Adoni, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Boya Pushpavathi, W/o. Boya Rambabu, R/o. H.No: 3/23, Ulindakonda Village & Post, Kallur Mdl, Kurnool Dt.**, by keeping the below mentioned property of her as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House bearing H.No: **1-37/1**, door facing towards southern side, situated in Sy.No: **216**, Pagidiroy Village, Tuggali Mdl, within the limits of **Peapally** Sub registration district and district registration of Kurnool, bounded as follows : **East**: House of Pandikona Nanepatel, **West** : House of Chakralla Basanna, **North**: Open site of Hanumantha Reddy, **South**: Rastha. **Built Measurements** : East to West 16 feet or 4.874 meters , North to South 60 feet or 18.28 meters. **Total Extent : 960** Sq.feet or 106.66 Sq.Yards or 89.183 Sq.meters. **Measurements** : East to West 16 feet or 4.874 meters , North to South 60 feet or 18.28 meters. **Total Extent : 960** Sq.feet or 106.66 Sq.Yards or 89.183 Sq.meters.

C.SOMA SEKHAR
Advocate, Cell: 94900 00338.

పబ్లిక్ నోటీస్ తేది:24-05-2024

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ ప్రాజెక్ట్ సిక్స్‌టీన్ రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ... క్లెయిమ్ చేస్తే, మార్ట్‌గేజ్, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సదలింపు, రూపకల్పన, ట్రస్ట్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్సీలు, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

వ. సం	రైతు పేరు	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	పి. సుమలత W/o గోవిందు	610	13.59	1.04	జోహరపురం	ఆస్పరి
2	పి. శ్రీనివాసులు S/o లక్ష్మణచౌదరి	602	14.23	1.04	జోహరపురం	ఆస్పరి
3	కాక నెట్టికంఠయ్య S/o కాక అంజినయ్య	572/A &572/B	7.08 &6.28	1.04	జోహరపురం	ఆస్పరి
4	పి.కళ్యాణ్‌రామ్‌చౌదరి S/o పి.తిమ్మయ్యచౌదరి	700/B	13.44	0.1	జోహరపురం	ఆస్పరి
	పి.రామ్‌కుమార్ S/o పి. నారాయణప్ప	700/B	13.44	0.94	జోహరపురం	ఆస్పరి
5	కె.అనిల్‌కుమార్ S/o కె.నాగేశ్వరరావు	709/1	16.04	1.04	జోహరపురం	ఆస్పరి
6	బి. పావని D/o పి. సుధాకర్‌రెడ్డి	632	13.59	1.04	జోహరపురం	ఆస్పరి
7	బి.పెద్దనోసెపాతప్ప S/o బి. క్రిష్టప్ప	563/B	5	0.12	జోహరపురం	ఆస్పరి
	కె.షేక్షావలి S/o కె.వీరన్న	563/C	5.32	0.92	జోహరపురం	ఆస్పరి
8	కె.చిన్నసంజప్ప S/o ఉచిరప్ప	502/A	18.74	1.04	జోహరపురం	ఆస్పరి
9	యస్.ఓంకార్‌రెడ్డి S/o లక్ష్మిరెడ్డి మద్దికెర	654/A	8.83	1.04	జోహరపురం	ఆస్పరి
	యస్.ఉమాకాంత్‌రెడ్డి S/o సల్లాపురం ఓంకార్‌రెడ్డి	654/B1	5.99		జోహరపురం	ఆస్పరి

బి. శివకృష్ణ, అడ్వకేట్, షాప్ నెం.3, 4వ ఫ్లోర్, స్కంద బిజినెస్ పార్క్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. సెల్ : 8008086291

పబ్లిక్ నోటీస్ తేది:24-05-2024

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ సెవెన్ రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

... ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

వ. సం.	రైతు పేరు	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	కె.వెంకటలక్ష్మి W/o. లేట్ కె.రంగారావు	691	21.6	1.04	పెద్దహోతూరు	ఆలూరు
2	రాములక్ష్మి W/o పదిక మల్లేశప్ప	176-C	4	0.78	పెద్దహోతూరు	ఆలూరు
	పి.రామిరెడ్డి S/o లేట్ పదిక నాగరాజు	158/B	1.4	0.26	పెద్దహోతూరు	ఆలూరు
3	కె.నిర్మలమ్మ W/o కె.హనుమంతప్ప	390	17.73	0.64	పెద్దహోతూరు	ఆలూరు
	కె. జనమ్మ W/o కె.సూర్యనారాయణ	390	17.73	0.20	పెద్దహోతూరు	ఆలూరు
	కె. జనమ్మ W/o కె.సూర్యనారాయణ	459-A	3.78	0.10	పెద్దహోతూరు	ఆలూరు
	కె.రాజు S/o కె.హనుమంతప్ప	390	17.73	0.10	పెద్దహోతూరు	ఆలూరు
4	మహాదేవి W/o భీమలింగప్ప	61	21.2	1.04	అంగస్కల్	ఆలూరు
5	ఎస్.మధుసూదన్‌రెడ్డి S/o ఎస్.పాండురంగారావు	166/A& 166/B	15.65	1.04	మరకట్టు	ఆలూరు
6	షేక్ ఖతిజాబీ W/o మహమ్మద్ గౌస్	834/A	6.38	0.39	ఆలూరు	ఆలూరు
	షేక్ నాసిర్ అహ్మద్ S/o S.Md హుస్సేన్	834/A	6.38	0.10	ఆలూరు	ఆలూరు
	మేకల క్రిష్ణ S/o యం.గోపాల్	834/B	6.6	0.55	హులేబీడు	ఆలూరు
7	జి. లావణ్య W/o జి.నరసన్న	643-B, 643-C	2.64, 3.9	1.04	పెద్దహోతూరు	ఆలూరు
8	బి.శివకుమార్ S/o బి.హుసేనప్ప	LP.NO -7	3.7	0.59	తుంబాలబీడు	ఆలూరు
	బీగారి రంగమ్మ D/o దేవప్ప	LP.NO -19	4.5	0.45	తుంబాలబీడు	ఆలూరు
9	ఎస్.పరమేశ్వరరెడ్డి S/o తిమ్మారెడ్డి	192	9.71	1.04	మరకట్టు	ఆలూరు
10	యం.శాంతి గౌడ్ S/o చంద్రప్ప	470	9.88	1.04	చిన్నహోతూరు	ఆస్పరి
11	జి.లక్ష్మమ్మ W/o సి.సిద్దప్ప	887/2	8.81	1.04	చిన్నహోతూరు	ఆస్పరి
12	యం. క్రిష్ణవేణి W/o యం.వెంకటేశ్వర్లు	377/O &396/C	2.52 &2.67	1.04	చిన్నహోతూరు	ఆస్పరి
13	కంసాలి తిరుమలాచారి S/o బ్రహ్మయ్య ఆచారి	109A& 110A	2.49& 6.56	1.04	హులేబీడు	ఆస్పరి
14	బి. ఈరన్న S/o జనప్ప	482	11.5	1.04	హులేబీడు	ఆస్పరి

బి. శివకృష్ణ, అడ్వకేట్, షాప్ నెం.3, 4వ ఫ్లోర్, స్కంద బిజినెస్ పార్క్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. సెల్ : 8008086291

పబ్లిక్ నోటీస్ తేది:24-05-2024

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ ప్రాజెక్ట్ ఎలెవెన్ రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై ...

... ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

వ. సం.	రైతు పేరు	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	బోయ ఎర్రిస్వామి S/o గురు స్వామి	538	1.81	1.04	పెద్దహోతూరు	ఆలూరు
2	పార అశోక్ S/o పార రాముడు	21	28.91	1.04	పెద్దహోతూరు	ఆలూరు
3	బోయ ఆకోల్‌కారి నారాయణప్ప S/o సిద్దప్ప	119	9.3	1.04	చిన్నహోతూరు	ఆస్పిరి
4	కె. దాదేమి మల్లయ్య S/o రామయ్య	319/A	29	1.04	చిన్నహోతూరు	ఆస్పిరి
5	హెచ్.చంద్రప్ప S/o హులేబీడు నల్లన్న	324A	5	1.04	చిన్నహోతూరు	ఆస్పిరి

బి. శివకృష్ణ, అడ్వకేట్, షాప్ నెం.3, 4వ ఫ్లోర్, స్కంద బిజినెస్ పార్క్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. సెల్ : 8008086291

పబ్లిక్ నోటీస్ తేది:24-05-2024

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ అయాన రెన్యూవబుల్ పవర్ ఫోర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, ... ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీ లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్ట్‌గేజ్, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సదలింపు, రూపకల్పన, ట్రస్ట్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్సీలు, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

వ. సం.	రైతు పేరు	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	లక్ష్మీకాంతరెడ్డి S/o వీరారెడ్డి	791	5.6	1.04	నేమకల్	చిప్పగిరి
	వై.క్రిష్టరెడ్డి S/o వీరారెడ్డి	791	5.6		నేమకల్	చిప్పగిరి
2	వాసుదేవరెడ్డి S/o రామక్రిష్ణారెడ్డి	240	5.15	1.04	నాగరదొన	చిప్పగిరి
	సి.సునిత W/o సి.భాస్కర్‌రెడ్డి	240	5.15		నాగరదొన	చిప్పగిరి
3	కురువ బాలసుంకయ్య S/o సుంకయ్య	51	6.6	1.04	నేమకల్	చిప్పగిరి
4	వి.భార్గవ S/o వి.సీతారామరాజు	83	14.08	1.04	బెల్దొన	చిప్పగిరి
	వి. సీతారామరాజు S/o వి.నారాయణప్ప	83	14.08		బెల్దొన	చిప్పగిరి
5	ఎన్.ఒ.గిరిరాజ S/o వీరభద్రప్ప	192	27.3	1.04	నేమకల్	చిప్పగిరి
	యస్.నరసింహులు S/o యస్.గోవిందప్ప				నేమకల్	చిప్పగిరి
6	యం.సంపత్‌కుమార్ S/o యం.విశ్వనాథ్(లేట్)					
	మధుసూదనగుప్త S/o యం.విశ్వనాథ్(లేట్)	595	16.15	1.04	నేమకల్	చిప్పగిరి
	నగేష్‌కుమార్ S/o యం.విశ్వనాథ్(లేట్)					
7	ఎ.మీనాక్షమ్మ W/o ఎ.సాయినాథ్‌రెడ్డి	617A	2.59	1.04	నేమకల్	చిప్పగిరి

బి. శివకృష్ణ, అడ్వకేట్, షాప్ నెం.3, 4వ ఫ్లోర్, స్కంద బిజినెస్ పార్క్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. సెల్ : 8008086291

జిల్లాలో తొలి ఫలితం మంత్రాలయానిదే !

● జూన్ 4న 17 రౌండ్లతో మధ్యాహ్నానికే తేలనున్న ఫలితం



మంత్రాలయం పుణ్యక్షేత్రం మహా ముఖద్వారం

మంత్రాలయం, మే 23: జిల్లాలో జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌లో తొలి ఫలితం మంత్రాలయం నియోజకవర్గానికే వెలువడనుంది. నియోజకవర్గం మొత్తం 17 రౌండ్లు కాగా, పత్తికొండ, కర్నూలు, ఆదోని 19 రౌండ్లు, కోడుమూరు, ఎమ్మిగనూరు 20 రౌండ్లు, పాణ్యం 26 రౌండ్లు, ఆలూరు 21 రౌండ్లలో మొత్తం 8 నియోజకవర్గాల్లో అత్యల్పంగా 17 రౌండ్లు కావడంతో మంత్రాలయం తొలి ఫలితం జూన్ 4న మధ్యాహ్నానికే తేలనుంది. నియోజకవర్గంలో కోసిగి, కౌతాళం, మంత్రాయలం, పెద్దకడుబూరు మండలాలు ఉండగా.. 14 రౌండ్లలో 17 టేబుళ్లలో ఓట్ల లెక్కింపు ఉంటుంది. నియోజకవర్గంలో 2,08,350 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో పురుషులు 87,808 మంది కాగా, 87,848 మంది మహిళలు, 11 మంది ఇతరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1,75,667 మంది ఓటు వేయడంతో 17 రౌండ్లలో 14 టేబుళ్లపై లెక్కింపు చేపట్టనున్నారు. మిగత ఏడు నియోజకవర్గాల్లో కౌంటింగ్ రౌండ్స్ అధికంగా ఉండటంతో ఫలితాలు కాస్త ఆలస్యం కానున్నాయి. జూన్ 4న బీసీ సామాజికవర్గానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, హ్యాట్రిక్ వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భవితవ్యం తేలనుంది.

అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

● స్నేహితునికి కుటుంబానికి రూ.56వేల ఆర్థిక సాయం



స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

మద్దికెర, మే 23: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తన స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. స్థానిక గిడ్డయ్య వీధిలో నివాసముంటున్న స్నేహితుడు షేక్షావలి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ.56వేలను సమీకరించి ఆయన కుటుంబానికి గురువారం అందజేశారు. భవిష్యత్తులో స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మిత్రులందరూ విరాళం ఇచ్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వాసుపత్రి కాన్పులకు సురక్షితం : డీఎంహెచ్‌ఓ

● పేదలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



వైద్యశాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

తుగ్గలి, మే 23: ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు సురక్షితమని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసర ప్రాంతాలను, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు వేసే టీకాలు క్రమం తప్పకుండా వేయాలన్నారు. వైద్యసేవలు అందించే రికార్డులను ఖచ్చితంగా పాటించాలన్నారు. సిబ్బంది గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు సూచించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ప్రవీణ్ కుమార్, ఫాతిమా, రమేష్, మౌలాలి, తదితరులు ఉన్నారు.

దేవనకొండ : జిల్లావైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మండలంలోని కరిడికొండ గ్రామంలో 'ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమాని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణులకు రక్తపోటు, షుగర్ ,రక్తహీనత లపై పరీక్షలు ఎప్పటికప్పుడు జరుపుతూ, హైరిస్క్ గర్భిణుల పట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు.

నిబంధనల మేరకు నిర్మాణాలు చేసుకోవాలి

ఆదోని టౌన్, మే 23: పట్టణ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను నిబంధనలకు లోబడి నిర్మించుకోవాలని మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ కాలనీలో జరుగుతున్న నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. అవినీతి రహితంగా ప్లాన్‌ల మంజూరు కోసం ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఆయన వెంట అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు కూడా ఉన్నారు.

అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తే చర్యలు

పత్తికొండ టౌన్, మే 23: ప్రభుత్వ అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తే.. అలాంటి షాపులపై చట్టపరమైన చర్యలు తప్పవని వ్యవసాయ మండల అధికారి వెంకట్రాముడు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని విత్తన దుకాణాలపై వ్యవసాయా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విత్తనాలను కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా విత్తన దుకాణాల యజమాన్యాల నుంచి రశీదు బిల్లులు తీసుకోవాలని సూచించారు. లూజు విత్తనాలు రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. వేసవిలో లైసెన్సు, అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలుతీసుకుని డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

స్ట్రాంగ్ రూంకు పోస్టల్ బ్యాలెట్ పత్రాల తరలింపు

ఎమ్మిగనూరు, మే23: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉద్యోగులు వినియోగించుకున్న పోస్టల్ బ్యాలెట్ పత్రాల పెట్టెలను గురువారం ఆర్వో చిరంజీవి ఆధ్వర్యంలో కర్నూలులోని స్ట్రాంగ్ రూంకు తరలించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈ నెల 6,7,8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు. 2775 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా ఇందులో 2617 మంది ఓటు వేశారు. వీటిని స్థానిక ట్రెజరీలో భద్రపరిచారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్యాలెట్ పత్రాల పెట్టెలను అధికారులు ప్రత్యేక వాహనంలో పోలీసు భద్రత మధ్య, అన్ని రాజకీయపార్టీల సమక్షంలో కర్నూలుకు తరలించారు. టీడీపీ పోస్టల్ బ్యాలెట్ పత్రాలను స్థానికంగా ఉంచటంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతోనే వీటిని తరలించినట్లు తెలుస్తోంది.

మంత్రాలయంలో భక్తుల రద్దీ



మంత్రాలయం మంతం ప్రాగంణంలో రద్దీగా ఉన్న భక్తులు

మంత్రాలయం, మే 23 : ప్రముఖపుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో కిక్కిర్సింది. రాఘవేంద్రస్వామి సజీవ సమాధి పొందిన గురువారం శుభదినం కావటంతో వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, నదితీరం, ఆర్‌టీసీ బస్టాండ్ భక్తులతో కోలాహలంగా మారింది. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్యూలైన్‌లు, పరిమళప్రసాదం వద్ద భక్తుల సందడిగా మారింది.భక్తులు రథోత్సవాల ఊరేగింపులో పాల్గొని పండితుల ఆశీస్సులు పొందారు.

వైసీపీ అరాచకాలకు ప్రజలే బుద్ధి చెబుతారు

● టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి డిమాండ్



మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, మే 23: రాష్ట్రంలో ఎన్నికల అనంతరం ఓటర్ల భయంతో వైసీపీ చేస్తున్న అరాచకాలకు ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెబుతారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయం మండలం మాధవరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఈవీఎంలను ధ్వంసం చేసి అడ్డు వచ్చిన టీడీపీ నాయకులపై దాడి చేసిన ఆయనను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన వారిపైన, టీడీపీ నాయకులపై, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులపై ఎన్నో దాడులు చేశారని గుర్తు చేశారు. ఈ అరాచకాలను సహించలేని ఏపీ ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి పట్టం కట్టబోతున్నారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని, అండగా తాను ఉన్నానని అన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు రఘునాథరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రాకేష్ రెడ్డి, రాజారెడ్డి, బొమ్మిశెట్టి నాగరాజు, రామయ్య, ఈడిగ వీరేష్, వగరూరు లింగప్ప, చిదానంద, నరసన్న, వీరేష్, నాగేష్, నాగరాజు, నరసింహులు, వీరన్న, కృష్ణ, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.


ఆర్లబండ పీఠాధిపతి మఠ్రిస్వామి సతీమణి రత్నమ్మ మృతి


కోసిగి మే 23: మండల పరిధిలోని ఆర్లబండ గ్రామం వెంకవధూత మఠం పీఠాధిపతి మఠ్రిస్వామి సతీమణి రత్నమ్మ అనారోగ్యంతో కర్ణాటకలోని గంగావతిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని ఆర్లబండ మఠానికి తీసుకువచ్చారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, మాధవరం రామక్రిష్ణారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, భరద్వాజశెట్టి, చెన్నబసప్ప, అడివప్పగౌడు, కృష్ణమోహన్ రెడ్డి, కొండగేని వీరారెడ్డి, జ్ఞానేష్, చింతలగేని నర్సారెడ్డిలు రత్నమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించి పీఠాధిపతి మఠ్రిస్వామి తాతను ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పీఠాధిపతి సతిమణి మృతి చాలా బాదాకరమని, భక్తులు ధైర్యంగా ఉండాలని కోరారు. మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి నివాళి అర్పించారు.

నీటి కోసం దాయాదుల మధ్య ఘర్షణ

● 10 మందికి గాయాలు
● ఎమ్మిగనూరు ఆసుపత్రిలో చికిత్స
● కర్నూలుకు ముగ్గురి తరలింపు

ఎమ్మిగనూరు, మే23: మండల పరిధిలోని గుడికల్ గ్రామంలో పొలాల్లో సాగునీటి పైప్‌లైన్‌కోసం దాయాదుల మధ్య ఘర్షణ చెలరేగి భౌతిక దాడులకు తెగబడ్డారు. గురువారం జరిగిన ఈ సంఘటనలో ముగ్గురికి రక్తగాయాలుకాగా మరి కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రామకృష్ణ, మద్దిలేటి దాయాదులు. పక్కపక్కనే పొలాలు ఉండటంతో సాగునీటికోసం పైపులైన్ వేసుకునే విషయంలో ఇరువురి మధ్య కొంతకాలంగా తగాదా నెలకొంది. ఈ క్రమంలో రెండు రోజులక్రితం మద్దిలేటి సాగనీటి పైపులు వేసుకున్నాడు. వీటిని రామకృష్ణ, అతని కుమారులు తొలగించారు. అయినప్పటికీ వాటని తిరిగి అమర్చాడు. విషయం తెలుసుకున్న రామకృష్ణ తిరిగి వాటిని తొలగించే ప్రయంత్నం చేయడంతో మద్దిలేటి, వారి కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకొని ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇరు వర్గాలకు చెందిన రామృష్ణ, మద్దిలేటి, శేఖర్‌కు తీవ్ర రక్తగాయలు కాగా ఇద్దరు మహిళలతోపాటు ఐదుగురికి రక్తగాయాలు అయ్యాయి. గాయపడిన వారిని గ్రామస్థులు హుటాహుటిన ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని కర్నూలుకు తరలించారు. రూరల్ పోలీసులు ఇద్దరి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





ఘర్షణలో గాయపడిన మద్దిలేటి, రామకృష్ణ